క్లుప్తంగా

మురుగుకాల్వలో పూడికతీత


కాల్వ శుభ్రం చేస్తున్న పంచాయతీ కార్మికులు

సాక్షి ఎఫెక్ట్..

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని ఒకటోవార్డు లో ఉన్న మురుగు కాల్వలో పూడిక తీయకపోవడంతో పిచ్చిమొక్కలు పెరిగి అ ధ్వానంగా మారింది. దీనిపై ఈనెల 16న సాక్షిలో పారిశుధ్యంపై పట్టింపేది..? శీర్షికన కథనం ప్రచురితమైంది. స్పందించిన ఎంపీఓ తిరుపతిరెడ్డి, కార్యదర్శి వీణారెడ్డి పంచాయతీ కార్మికులతో మురుగు కాలువలో పూడిక తీయించి పిచ్చిమొక్కలు తొలగింపజేశారు.

బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు

నిర్మల్‌టౌన్: స్కూల్ గేమ్స్ ఫెడరేషన్ ఆధ్వర్యంలో నిర్మల్ క్లబ్‌లో జిల్లా స్థాయి అండర్ –14, –17 విభాగాల్లో బాల, బాలికలకు బ్యాడ్మింటన్ ఎంపిక పోటీలు నిర్వహిస్తున్నట్లు ఎస్‌జీఎఫ్ సెక్రటరీ రవీందర్‌గౌడ్ బుధవారం ఓ ప్రకటనలో తెలిపారు. ఆసక్తి కల్గిన క్రీడాకారులు ఈనెల 20న ఆధార్ కార్డు, బోనఫైడ్ తీసుకురావాలని సూచించారు. మరిన్ని వివరాలకు ఫోన్ నంబర్ 99631 98021లో సంప్రదించాలని కోరారు.

ఏకరూప దుస్తులు పంపిణీ

సోన్: మండలకేంద్రంలోని కస్తూరిబాలో బుధవారం విద్యార్థినులకు పాఠశాల ప్రత్యేకాధికారి, ఎంపీడీఓ సురేశ్, ఎస్‌ఓ లతాదేవి ఏకరూప దుస్తులు(యూనిఫాం) పంపిణీ చేశారు. ఆరోతరగతి నుంచి పదో తరగతి చదువుతున్న 242 మంది విద్యార్థులకు ఒక జత చొప్పున అందించారు. ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులున్నారు.

ఆలయ నిర్మాణానికి విరాళం

కడెం: మండలంలోని కొండుకూర్ పంచాయతీ పరిధిలోని పాతకొండుకూర్ గ్రామంలో నిర్మిస్తున్న పోచమ్మ ఆలయానికి యూత్ కాంగ్రెస్ జిల్లా అధ్యక్షుడు పొద్దుటూరి సతీశ్‌రెడ్డి, సంతోశ్‌రెడ్డి, సంపత్‌రెడ్డి రూ.10,016ను విరాళంగా అందజేశారు. పూజలు చేసి నిర్మాణ పనులను ప్రారంభించారు. భూదాత క్లెం రాజిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ మండలాధ్యక్షుడు మల్లేశ్, ఆలయ కమిటీ చైర్మన్ శ్రీనివాస్, సత్యంచారి, భూమన్న, తదితరులు ఉన్నారు.

ఎస్పీకి సన్మానం

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో గణేశుడి నిమజ్జనం శాంతియుతంగా నిర్వహించినందుకు గుల్జార్ మజీద్ మేనేజింగ్ కమిటీ ఆధ్వర్యంలో బుధవారం ఎస్పీ జానకీషర్మిలను, డీఎస్పీ గంగారెడ్డి, పట్టణ సీఐ ప్రవీణ్‌కుమార్‌ను కలిసి శాలువాతో సన్మానించారు. స్థానిక కౌన్సిలర్ రఫ్వా, మజీద్ మేనేజింగ్ కమిటీ అధ్యక్ష, కార్యదర్శులు సయ్యద్ బషీర్ అలీ, మహమ్మద్ వహీద్ తదితరులు పాల్గొన్నారు.

అథ్లెటిక్స్‌లో విద్యార్థుల ప్రతిభ

ఖానాపూర్: పట్టణంలోని శాంతినగర్ కాలనీలో ఉన్న మహాత్మ జ్యోతిబాపులే బాలుర గురుకుల పాఠశాల విద్యార్థులు జిల్లా స్థాయి అథ్లెటిక్స్ పోటీల్లో ప్రతిభ కనబరిచారని ప్రిన్సిపాల్ విశ్వేశ్వర్, పీఈటీ రమేశ్ తెలిపారు. పాఠశాలకు చెందిన రాఘవ లాంగ్‌జంప్, షాట్‌పుట్‌లో బంగారు పతకం, కార్తీక్ డిస్కస్‌త్రోలో వెండి, సంతోష్ లాంగ్‌జంప్‌లో వెండి, ప్రణయ్ 200 మీటర్లలో వెండిపతకం సాధించారని పేర్కొన్నారు. వారిని ఉపాధ్యాయులు అభినందించారు.

పీఆర్ కమిషనర్‌ను కలిసిన విఠల్‌రెడ్డి

భైంసాటౌన్: రాష్ట్ర పంచాయతీరాజ్(పీఆర్) కమిషనర్ అనిత రామచంద్రన్‌ను మాజీ ఎమ్మెల్యే జి.విఠల్‌రెడ్డి బుధవారం కలిశారు. హైదరాబాద్‌లోని వారి కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిసి.. ముథోల్ నియోజకవర్గంలో నెలకొన్న రోడ్ల సమస్యలను వివరించారు. ఉపాధిహామీలో చేసిన పనులకు బిల్లులు మంజూరు చేయాలని విన్నవించారు.

‘మడిపల్లి’ జ్ఞాపకాలు భద్రం


నివాళులర్పిస్తున్న కవులు, రచయితలు

నిర్మల్‌ఖిల్లా: సాహితీ రంగంలో నిర్మల్ కీర్తిని కవి మడిపల్లి భద్రయ్య తనదైన శైలిలో ఇనుమడింప చేశారని.. వారి జ్ఞాపకాలు భద్రంగా ఉంటాయని సాహితీవేత్తలు కొనియాడారు. భద్రయ్య మూడో వర్ధంతి పురస్కరించుకుని బుధవారం జిల్లా కేంద్రంలోని శాస్త్రీనగర్ కూడలి వద్ద ఉన్న వారి విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. భద్రయ్య –ఇందిరా ట్రస్ట్ ఆధ్వర్యంలో అన్నదానం ఏర్పాటు చేశారు. జిల్లాకు చెందిన పలువురు కవులు రచయితలైన డాక్టర్ కష్టంరాజు, వెంకట్ బొందిడి పురుషోత్తంరావు, పత్తి శివప్రసాద్, నూకల విజయ్‌కుమార్, పోలీస్ భీమేశ్ తోపాటు భద్రయ్య కుటుంబసభ్యులు మహేశ్వర్, ప్రసాద్, హరిహరనాథ్, సాయినాథ్ తదితరులు పాల్గొన్నారు.

ఈసారైనా కష్టాలు తీరేనా..?

- అధ్వానంగా జామ్–యాకర్‌పెల్లి రోడ్డు
- కొట్టుకుపోయిన కల్వర్టు, కోతకు గురైన దారి
- రాకపోకలకు ఇబ్బంది పడుతున్న ప్రయాణికులు
- మూడేళ్లుగా పట్టించుకోని అధికారులు


ప్రమాదకరంగా రోడ్డు


వర్షాలకు కోతకు గురైన కల్వర్టు

సారంగపూర్: మండలంలోని జామ్–యాకర్‌పెల్లి గ్రామాల మధ్య ఉన్న మూడు కిలోమీటర్ల రోడ్డు అధ్వానంగా మారింది. ఇప్పటికే తారు లేచిపోయి గుంతలు ఏర్పడటంతో రాకపోకలు సాగించేందుకు ఆయా గ్రామాల ప్రజలతోపాటు పంట పొలాలకు వెళ్లేందుకు రైతులు ఇబ్బందిపడుతున్నారు.

మూడేళ్ల కిందట దెబ్బతిన్న వైనం..

ఎనిమిదేళ్ల కిందట జామ్ నుంచి యాకర్‌పెల్లి మీదుగా గొడిసెర, బీరవెల్లి వరకు ఎనిమిది కిలోమీటర్ల మేర రోడ్డు నిర్మించారు. మూడేళ్ల కిందట కురిసిన భారీ వర్షాలకు జామ్–యాకర్‌పెల్లి గ్రామాల మధ్యలో ఉన్న కల్వర్టులు కొట్టుకుపోయి రోడ్డు కూడా కోతకు గురైంది. అప్పటి జామ్ గ్రామ సర్పంచ్ ప్రజలకు ఇబ్బందులు తలెత్తకుండా మొరం పోయించి తాత్కాలికంగా మరమ్మతులు చేపట్టారు. ఇటీవలి వర్షాలకు సదరు మొరం కొట్టుకుపోవడంతో రోడ్డుకు మరోవైపు పెద్ద గుంత ఏర్పడింది. దీంతో ఈ మార్గంలో రాకపోకలు సాగించే వాహనదారులు గుంతలో పడిపోయి గాయాలపాలవుతున్నారు.

సమస్య పరిష్కరించాలి..

ఇప్పటికైనా అధికారులు, పాలకులు తక్షణం స్పందించి రోడ్డుకు, కల్వర్టులకు మరమ్మతులు చేయించి ఇబ్బందులను దూరం చేయాలని ఆయా గ్రామాల ప్రజలు వేడుకుంటున్నారు.

ప్రతిపాదనలు పంపించాం

జామ్ నుంచి యాకర్‌పెల్లి, గొడిసెర మీదుగా బీరవెల్లి వెళ్లే రోడ్డు.. జామ్–యాకర్‌పెల్లి మధ్యలో కోతకు గురైంది. యాకర్‌పెల్లి వెళ్లే తారు రోడ్డు, కల్వర్టులు, బీరవెల్లి సమీపంలో స్వర్ణ నదిపై వంతెన నిర్మాణానికి నిధులు మంజూరు చేయాలని రూ.7.2కోట్లతో ప్రతిపాదనలు సిద్ధం చేసి ఉన్నతాధికారులకు పంపించాం. నిధులు మంజూరవగానే టెండర్లు నిర్వహించి పనులు ప్రారంభిస్తాం. అప్పటి వరకు తాత్కాలికంగా రోడ్డుకు మరమ్మతులు చేయిస్తాం.

– దేవిదాస్, ఇన్‌చార్జి ఏఈ, పంచాయతీరాజ్

ఎమ్మెల్యేను కలిసిన ఎంపీడీవోలు


ఎమ్మెల్యేకు పూలమొక్క అందిస్తున్న ఎంపీడీవోలు

భైంసాటౌన్:ముథోల్ నియోజకవర్గంలోని కుంటాల, కుభీర్, లోకేశ్వరం, భైంసా మండలాలకు రెగ్యులర్ ఎంపీడీవోలు నియమితులయ్యారు. దీంతో బుధవారం పట్టణంలోని ఎమ్మెల్యే పి.రామారావు పటేల్‌ను వారి నివాసంలో మర్యాద పూర్వకంగా కలిశారు. ఈసందర్భంగా ఎమ్మెల్యేను శాలువాతో సన్మానించి పూలమొక్క అందించారు.

బాధిత కుటుంబాలకు పరామర్శ

లోకేశ్వరం: మండలంలోని రాజూర గ్రామంలో అప్ప పోతన్న, తోట సంజీవ్, హవర్గలో రామకృష్ణ అనారోగ్యంతో మృతిచెందారు. బుధవారం బాధిత కుటుంబాలను ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ పరామర్శించారు. హవర్గలో ఇటీవలి వర్షాలకు కూలిన ఓడ్నాల భూమన్న ఇంటిని పరిశీలించారు. వారి వెంట రమేశ్, జయసాగర్‌రావు, లింగన్న, సాయన్న, నల్ల రమేశ్, నారాయణ్ ఉన్నారు.

బుద్ధుడి బోధనలు ఆచరణీయం

తానూరు: ప్రతి ఒక్కరూ బుద్ధుడి బోధనలు ఆచరించి సన్మార్గంలో నడవాలని భారతీయ బౌద్ధ మహాసభ జిల్లా అధ్యక్షుడు వాగ్మారే రమేశ్‌బాబు అన్నారు. బుధవారం మండలంలోని కల్యాణి గ్రామంలో భారతీయ బౌద్ధ మహాసభ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన వర్షవాజ్ కార్యక్రమంలో పాల్గొని మాట్లాడారు. బుద్ధవిహార్‌లో నిత్యం ఉదయం, సాయంత్రం వందన కార్యక్రమం చేయాలని పేర్కొన్నారు. బుద్ధుడి చరిత్ర వివరించి పంచరంగి జెండాను ఆవిష్కరించారు. కార్యక్రమంలో గ్రామ అధ్యక్షులు పాండురంగ్ సిర్‌సాగర్, భారతీయ బౌద్ధ మహాసభ నాయకులు ప్రభాకర్, నారాయణ వాగ్మారే, రాంచందర్ జంగ్మే, ఆనంద్‌రావు బన్సోడే, నాగోరోవు, దిలీప్ తదితరులు ఉన్నారు.

మొక్కలు నాటి సంరక్షించాలి

- డీఆర్డీవో విజయలక్ష్మి
- కొనసాగుతున్న స్వచ్ఛత–హీ–సేవా


నర్సాపూర్(జి)లో విద్యార్థులు నాటిన మొక్క వద్ద డీఆర్డీవో విజయలక్ష్మి

నర్సాపూర్(జి): పర్యావరణ పరిరక్షణకు మొక్కలు నాటి సంరక్షించాలని డీఆర్డీవో విజయలక్ష్మి అన్నారు. మండలకేంద్రంలోని జిల్లా ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత–హీ–సేవా కార్యక్రమంలో భా గంగా విద్యార్థులతో మొక్కలు నాటించారు. అనంతరం విద్యార్థులకు పరిశుభ్రతపై వ్యాసరచన పోటీలు నిర్వహించారు. ప్రధానోపాధ్యాయులు కిషన్‌రావు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

సోన్: మండలంలోని న్యూబొప్పారం ప్రాథమిక పాఠశాలలో బుధవారం ప్రధానోపాధ్యాయులు వరలక్ష్మి స్వచ్ఛత–హీ–సేవాపై విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ సందర్భంగా పరిసరాలను పంచాయతీ కార్మికులు శుభ్రం చేశారు. కార్యదర్శి అశోక్, అంగన్‌వాడీ టీచర్ అనురాధ, ఎఫ్ఏ రాజు, ఉపాధ్యాయులు అరుంధతి, ముత్యం పాల్గొన్నారు.

లోకేశ్వరం: మండలంలోని కన్కపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో స్వచ్ఛత–హీ–సేవాపై విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించారు. గెలుపొందిన విద్యార్థులకు ఎంపీడీవో వెంకటరమేశ్ బహుమతులు అందజేశారు. ప్రాథమిక పాఠశాలలో ఆధ్వర్యంలో జరుగుతున్న మరమ్మతులను ఎంపీడీవో పరిశీలించారు. ఈవోపీఆర్డీ సోలమాన్‌రాజ్, ప్రధానోపాధ్యాయులు ప్రభాకర్, సాయారెడ్డి, వెంకటరమణ, సదానందం ఉన్నారు.

ప్రశాంతంగా నిమజ్జనం


ఖానాపూర్‌లో నిమజ్జనం చేస్తున్న నాయకులు


లక్ష్మణచాందలో వినాయకుడి శోభాయాత్రలో..


నిర్మల్‌లో అన్నప్రసాదం ఇస్తున్న అప్పాల గణేశ్


లోకేశ్వరం : ధర్మోరాలో గణేశుడిని ఎడ్లబండిలో ఉంచి శోభాయాత్ర నిర్వహిస్తున్న భక్తులు

ఖానాపూర్: పట్టణంలో వినాయకుల నిమజ్జనం బుధవారం ప్రశాంతంగా ముగిసింది. మంగళవారం రాత్రి ప్రారంభమైన గణనాథుడి శోభాయాత్ర వీధుల గుండా బుధవారం మధ్యాహ్నం వరకు సాగింది. భాజ భజంత్రీల నడుమ యువకులు నృత్యాలు చేస్తూ సందడిగా గడిపారు. శ్రీరాంనగర్ కాలనీలోని ఉత్తరవాహిని గౌతమిగోదావరి తీరంలో ప్రతిమలను మండపాల నిర్వాహకులు నిమజ్జనం చేశారు. సీఐ సైదారావు ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు. మున్సిపల్ చైర్మన్ చిన్నం సత్యం, పాలకవర్గం ఆధ్వర్యంలో గోదావరి క్రేన్‌తోపాటు గజఈతగాళ్లను ఏర్పాటు చేశారు.

మహా అన్నదానం..

నిర్మల్‌టౌన్: జిల్లా కేంద్రంలో గణేశుడి నిమజ్జన శోభాయాత్రలో భక్తులకు మాజీ మున్సిపల్ చైర్మన్ అప్పాల గణేశ్ చక్రవర్తి మహా అన్నదానం ఏర్పాటు చేశారు. మున్సిపల్, పోలీస్ సిబ్బంది, భక్తులకు మంగళవారం రాత్రి స్థానిక రూరల్ పోలీస్‌స్టేషన్, ద్యాగావాడ, గాంధీచౌక్ ప్రాంతాల్లో సుమారు 25వేల మందికి అల్పాహారం అందించారు. బుధవారం ఉదయం వినాయక సాగర్ చెరువు వద్ద పదివేల మందికి అన్నదానం చేశారు. కార్యక్రమంలో పలువురు కౌన్సిలర్లు, తదితరులు ఉన్నారు.

లక్ష్మణచాంద: మండలంలోని వివిధ గ్రామాల్లో యువకుల సందడి నడుమ వినాయక నిమజ్జనం నిర్వహించారు. మంగళవారం నుంచి బుధవారం సాయంత్రం వరకు శోభాయాత్ర కొనసాగింది.

కుంటాల: నిమజ్జనం సందర్భంగా మండలంలోని ఆయా గ్రామాల్లో మంగళవారం ప్రారంభమైన వినాయకుడి శోభాయాత్ర బుధవారం కొనసాగింది. యువకులు నృత్యాలు చేస్తూ విగ్రహాలను చెరువులు, వాగుల్లో నిమజ్జనం చేశారు. అవాంఛనీయ ఘటనలు జరగకుండా ఎస్సై భాస్కరాచారి ఆధ్వర్యంలో పోలీసులు బందోబస్తు నిర్వహించారు.

లోకేశ్వరం: మండలంలోని ధర్మోరా, పిప్రి, లోకేశ్వరం, గొడిసెరా గ్రామాల్లో 11 రోజుల పాటు పూజలందుకున్న గణేశుడి ప్రతిమలను మంగళవారం నిమజ్జనం చేశారు. ధర్మోరలో శ్రీకాంత్ యూత్ ఆధ్వర్యంలో లంబోదరుడిని ఎడ్ల బండిపై ఉంచి గ్రామంలోని వీధుల గుండా శోభాయాత్ర నిర్వహించారు.

బైక్‌లు ఢీ.. ఇద్దరికి తీవ్ర గాయాలు


గాయపడ్డ ఉపేందర్

లక్ష్మణచాంద: రెండు బైక్‌లు ఎదురెదురుగా ఢీకొనడంతో ఇద్దరు తీవ్రంగా గాయపడ్డ ఘటన బుధవారం సాయంత్రం మండలంలోని పీచర–సోన్ మండలంలోని న్యూవెల్మల్ గ్రామాల మధ్య చోటు చేసుకుంది. స్థానికుల కథనం ప్రకారం.. మండలంలోని తిర్పెల్లి గ్రామానికి చెందిన ఉపేందర్ పని నిమిత్తం బైక్‌పై సోన్‌కు వెళ్లి తిరిగి ఇంటికి వస్తున్నాడు. మల్లాపూర్ ప్రభుత్వ ఉన్నత పాఠశాల ప్రధానోపాధ్యాయుడు నాగన్న బైక్‌పై నిర్మల్‌లోని తన ఇంటికి వెళ్తుండగా పీచర–న్యూవెల్మల్ గ్రామాల మధ్య వీరి బైక్‌లతో ఎదురురెదురుగా ఢీకొన్నారు. దీంతో ఉపేందర్, నాగన్నలకు తీవ్ర గాయాలయ్యాయి. స్థానికులు వీరిని 108లో నిర్మల్ ఏరియా ఆసుపత్రికి తరలించారు. మెరుగైన చికిత్స కోసం నాగన్నను హైదరాబాద్ తీసుకెళ్లారు.

కాంగ్రెస్ నాయకుల నిరసన


లోకేశ్వరంలో దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నేతలు


భైంసాలో మాట్లాడుతున్న కాంగ్రెస్ నాయకులు

లోకేశ్వరం: కాంగ్రెస్ అగ్ర నాయకులు, పార్లమెంట్‌లో ప్రతిపక్ష నేత రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఢిల్లీ బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్విదర్ సింగ్‌ను అరెస్టు చేయాలని కాంగ్రెస్ మండలాధ్యక్షుడు గడ్డం సుదర్శన్‌రెడ్డి డిమాండ్ చేశారు. బుధవారం మండలకేంద్రంలో తన్విందర్ సింగ్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ కార్యకర్తలు దహనం చేశారు. బీజేపీ నుంచి ఆయనను వెంటనే బహిష్కరించాలని పేర్కొన్నారు. కాంగ్రెస్ నాయకులు షఫీ, నర్సింగ్‌రావు, రాజేశ్వర్, సుధీర్‌రెడ్డి, తోట నర్సయ్య, భోజారెడ్డి, నరేశ్, చందు పాల్గొన్నారు.

బాసర: రాహుల్‌గాంధీపై చేసిన వ్యాఖ్యలను నిరసిస్తూ మండల కేంద్రంలోని శివాజీచౌక్‌లో ప్రధాన రహదారిపై బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్విదర్ దిష్టిబొమ్మను కాంగ్రెస్ నాయకులు దహనం చేశారు. కాంగ్రెస్ మండలాధ్యక్షుడు మమ్మాయి రమేశ్, పలువురు నాయకులు పాల్గొన్నారు.

భైంసారూరల్: మండలంలోని మాంజ్రి గ్రామం వద్ద జాతీయ రహదారిపై కాంగ్రెస్ నాయకులు బుధవారం ఢిల్లీ బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్విధర్‌సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ పార్టీ ముథోల్ నియోజకవర్గ ఇన్‌చార్జి ఆనంద్‌రావు పటేల్ మాట్లాడారు. తన్విధర్‌సింగ్‌ను బీజేపీ నుంచి బహిష్కరించాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు షేక్ అంజద్, ఫారూక్, జావిద్‌ఖాన్, ప్రశాంత్, హైమద్‌ఖాన్, సయ్యద్ అలా, సతీశ్, గంగాధర్ పాల్గొన్నారు.

భైంసాటౌన్: రాహుల్‌గాంధీపై అనుచిత వ్యాఖ్యలు చేసిన బీజేపీ నాయకులపై చర్యలు తీసుకోవాలని కాంగ్రెస్ నాయకులు డిమాండ్ చేశారు. మాజీ ఎమ్మెల్యే బి.నారాయణ్ రావు పటేల్ ఆదేశాల మేరకు పట్టణంలోని అంబేద్కర్ విగ్రహం వద్ద బుధవారం నిరసన తెలిపి రాస్తారోకో చేపట్టారు. అనంతరం రావ్నిత్ బిట్టు చిత్రపటాన్ని దహనం చేశారు. కార్యక్రమంలో బ్లాక్ కాంగ్రెస్ కమిటీ అధ్యక్షుడు శంకర్ చంద్రే, నాయకులు లతీఫ్, ముత్యం రెడ్డి, షాహిద్, గజానంద్, తదితరులున్నారు.

ముథోల్: మండలకేంద్రంలోని కొత్త బస్టాండ్ సమీపంలో కాంగ్రెస్ నాయకులు ఢిల్లీ బీజేపీ మాజీ ఎమ్మెల్యే తన్వీందర్ సింగ్ దిష్టిబొమ్మను దహనం చేశారు. కాంగ్రెస్ మండల ఇన్‌చార్జి రావుల గంగారెడ్డి, కిషన్‌పటేల్, ప్రేమ్‌నాథ్‌రెడ్డి, పతంగి కిషన్, పల్లె నాగేష్, ముద్గల్ శంకర్‌యాదవ్, ప్రవీణ్‌యాదవ్, పోతారెడ్డి, దిగంబర్ తదితరులున్నారు.

పీఆర్టీయూతోనే సమస్యల పరిష్కారం


కడెంలో ఎన్నికైన నూతన మండల కార్యవర్గం


కుంటాలలో ఎన్నికైన కార్యవర్గం


దస్తురాబాద్‌లో ఎన్నికైన మండల కార్యవర్గం

కడెం: పీఆర్టీయూతోనే ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారమని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు తోట నరేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి వెంకటరమణారావు అన్నారు. బుధవారం కడెంలోని జెడ్పీ పాఠశాలలో పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా బోయిని వెంకటరమణ, ప్రధాన కార్యదర్శిగా బొమ్మిడి మహేశ్వర్, అసోసియేట్ అధ్యక్షుడిగా దామోదర్, మహిళా ఉపాధ్యక్షురాలిగా విద్యాలత, కార్యదర్శిగా గంగారాం ఎన్నికయ్యారు. కోట వేణు, శ్రీనివాస్, వెంకటరమణ తదితరులున్నారు.

కుంటాల: మండల కేంద్రంలో పీఆర్టీయూ కుంటాల మండల కార్యవర్గాన్ని బుధవారం ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. మండలాధ్యక్షుడిగా అంబకంటి సతీశ్‌కుమార్, ఉపాధ్యక్షుడిగా కొండ ప్రవీణ్‌కుమార్, అసోసియేట్ అధ్యక్షుడిగా బర్కుంట నవీన్, మహిళా కార్యదర్శిగా లక్ష్మి ఎన్నికయ్యారు. జిల్లా అధ్యక్షుడు తోట నరేంద్రబాబు, ప్రధాన కార్యదర్శి బీవీ రమణారావు తదితరులు పాల్గొన్నారు.

దస్తురాబాద్: ఉపాధ్యాయుల సమస్యల పరిష్కారానికి పీఆర్టీయూ కృషి చేస్తుందని ఆ యూనియన్ జిల్లా అధ్యక్షుడు నరేంద్రబాబు అన్నారు. బుధవారం దస్తురాబాద్‌లో పీఆర్టీయూ మండల కార్యవర్గాన్ని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. దస్తురాబాద్ మండలాధ్యక్షుడిగా వెంకట్ నరసింహరావు, ప్రధాన కార్యదర్శిగా వెంకటనారాయణ, కార్యదర్శిగా సునేషాహ, అసోసియేట్ అధ్యక్షుడిగా మల్లేశ్, మహిళా ఉపాధ్యక్షురాలిగా వెన్నెల ఎన్నికయ్యారు.

అంబేద్కర్ విగ్రహావిష్కరణ

నిర్మల్‌టౌన్: అన్ని వర్గాల ప్రజలకు హక్కులు కల్పించిన మహానుభావుడు అంబేద్కర్ అని..వారి ఆశయాలను కొనసాగించాలని అంబేద్కర్ యువజన సంఘం నాయకులు అన్నారు. జిల్లా కేంద్రంలోని శాంతినగర్ కాలనీలో బుధవారం అంబేద్కర్ యువజన సంఘం ఆధ్వర్యంలో అంబేద్కర్ విగ్రహం ఆవిష్కరించారు. కార్యక్రమంలో అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షుడు వెంకటస్వామి, జిల్లా అధ్యక్షుడు బత్తుల రంజిత్, నాయకులు బొడ్డు లక్ష్మణ్, ప్రభాకర్, గడ్డం శ్రీనివాస్, కొంతం అడెల్లు, చంద్రశేఖర్, రాజేశ్వర్, స్వామి, అశోక్, సర్వేశ్వర్, పోశెట్టి, రాజు, సతీశ్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు.

వాహనాలు చోరీ

బాసర: మండలంలోని కిర్గుల్(కె) గ్రామంలో మంగళవారం రాత్రి తన ఇంటి ముందు పార్క్ చేసిన బైక్ కన్పించకపోవడంతో పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేసినట్లు మెంతెన రాజు తెలిపారు. బుధవారం లేచేసరికి తన టీఎస్18జీ 8704 నంబర్ కల్గిన పల్సర్ బైక్ కన్పించలేదని.. చుట్టు పక్కల వెతికినా ఆచూకీ దొరకలేదని పేర్కొన్నారు. కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నామని.. బైక్ కన్పిస్తే పోలీసులకు లేదా 87126 59540, 84283 36744 నంబర్లకు సమాచారం ఇవ్వాలని ఎస్సై గణేశ్ సూచించారు.

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని ఆరోవార్డులో మంగళవారం రాత్రి తన ఇంటి ముందు నిలిపిన టీఎస్ 18బీ8535 అనే నంబర్ కల్గిన టీవీఎస్ ఎక్సెల్ మోపెడ్‌ను దొంగలు ఎత్తుకెళ్లినట్లు హైమద్ అనే వ్యక్తి వాపోయాడు. మోపెడ్ ఎత్తుకెళ్లిన వ్యక్తి తెల్ల చొక్కా, నల్ల ప్యాంటు ధరించి ఉన్నట్లు కాలనీవాసులు పేర్కొన్నారు. పోలీసులకు ఫిర్యాదు చేయనున్నట్లు బాధితుడు తెలిపాడు.

సంక్షిప్త వార్తలు

పరిశుభ్రతపై దృష్టిసారించాలి

తానూరు: గ్రామాలు పరిశుభ్రంగా ఉండేలా సిబ్బంది దృష్టి సారించాలని ఎంపీడీవో అబ్దుల్ సమద్ సూచించారు. బుధవారం మండలంలోని కోలూరులో పర్యటించారు. మురికి కాలువలను ఎప్పటికప్పుడు శుభ్రం చేసి గ్రామస్తులకు క్లోరినేషన్ నీటినే అందించాలన్నారు. ప్రాథమిక పాఠశాల, అంగన్‌వాడీ కేంద్రాలను పరిశీలించారు. వైద్య సిబ్బందితో సమావేశమై ప్రజలకు వైద్య సేవలు అందించాలని పేర్కొన్నారు. కార్యదర్శి తిరుపతి ఉన్నారు.

పారిశుద్ధ్య పనులు పరిశీలన

లక్ష్మణచాంద: మండలంలోని మాచాపూర్, మునిపెల్లి, చింతల్ చాంద గ్రామాల్లో జరుగుతున్న పారిశుధ్య పనులను బుధవారం ఎంపీడీవో రాధ పరిశీలించారు. మునిపెల్లిలో ఓటర్ జాబితాను పరిశీలించి వివరాలు తెలుసుకున్నారు.

కళాజాత ప్రదర్శన

సోన్: మండల కేంద్రంలో బుధవారం తెలంగాణ సాంస్కృతిక సారథి కళాకారులు మూఢనమ్మకాలు, సీజనల్‌వ్యాధులు, పచ్చదనం, పరిశుభ్రతపై కళాజాత నిర్వహించారు. మిమిక్రీ, మ్యాజిక్ ప్రదర్శనలతో ప్రజలకు అవగాహన కల్పించారు. కళాకారులు తిరునగరి సుధాకర్ స్వామి, కదారి రఘునాథ్, సుదర్శన్, నాగరాజు, జితేందర్, లక్ష్మణ్, హెల్త్ సూపర్‌వైజర్ నరసింహస్వామి, కార్యదర్శి లక్ష్మణ్, ఏఎన్‌ఎం, ఆశావర్కర్లు తదితరులు పాల్గొన్నారు.

‘ముమ్మాటికీ విద్రోహ దినమే’

కుభీర్: తెలంగాణ సాయుధ పోరాటంలో ఎంతో మందిని నిజాం సైన్యం పొట్టనపెట్టుకుందని.. సెప్టెంబర్ 17 ముమ్మాటికీ విద్రోహదినమేనని సీపీఎంఎల్ మాస్‌లైన్ రాష్ట్రనాయకులు కె.రాజన్న అన్నారు. బుధవారం మండలంలోని చాతా గ్రామంలో సీపీఎంఎల్ మాస్‌లైన్ ప్రజాపంథా ఆధ్వర్యంలో విద్రోహదినంపై సదస్సు నిర్వహించారు. నాయకులు అప్ప లక్ష్మణ్, దేవిదాస్, సాయి గంగాధర్, భోజన్న, ముత్తుబాయి, లక్ష్మిబాయి ఉన్నారు.

ఎండాకు తెగులును నివారించాలి

సోన్: వరి పంటను ఆశిస్తున్న ఎండాకు తెగులు నివారణకు రైతులు జాగ్రత్తలు తీసుకోవాలని ఏఓ గొల్లపల్లి వినోద్ అన్నారు. బుధవారం మండలంలోని కూచన్‌పెల్లి గ్రామంలో వరి పొలాలను రైతులతో కలిసి పరిశీలించారు. వరిలో ఎండాకు తెగులు నివారణకు నత్రజని ఎరువులు వాడొద్దని.. గట్లపై గడ్డి లేకుండా చూసుకోవాలన్నారు. కార్యక్రమంలో ఏఈవోలు ఉమా మహేశ్వరి, ప్రగతి, రైతులు అర్జున్, లింగన్న తదితరులు ఉన్నారు.

ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా మురళి

కుంటాల: కుంటాల ఆదర్శ పాఠశాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా జి.మురళి బుధవారం బాధ్యతలు స్వీకరించారు. ఇక్కడ పని చేసిన ప్రిన్సిపాల్ శ్రీనివాస్‌ప్రసాద్ నిజామాబాద్ జిల్లా బాల్కొండ ఆదర్శ పాఠశాలకు బదిలీపై వెళ్లగా.. జగిత్యాల జిల్లా మల్లాపూర్ ఆదర్శ పాఠశాల నుంచి బదిలీపై వచ్చిన జి.మురళి కుంటాల ఇన్‌చార్జి ప్రిన్సిపాల్‌గా బాధ్యతలు స్వీకరించారు.

అలరించిన ఒగ్గు కథ

కుభీర్: మండల కేంద్రంలో మూడు రోజులు గా చెబుతున్న ఎల్లమ్మ ఒగ్గుకథ మంగళవా రం రాత్రి ముగిసింది. బోయిగల్లిలోని న చి కే త గణేశుడి మండలి వద్ద సిరిసిల్ల జిల్లా గంభీ రావుపేట మండలం కొంమది గ్రామానికి చె ందిన వనం రాజయ్య కళాబృందం చెప్పిన ఒ గ్గు కథను తిలకించేందుకు ప్రజలు తరలివచ్చారు.

వెదురు బొంగుల దినోత్సవం

ఖానాపూర్: పట్టణంలో మేదరి సంఘం ఆధ్వర్యంలో బుధవారం ప్రపంచ వెదురు బొంగుల దినోత్సవం నిర్వహించారు. ఈసందర్భంగా మేదరి కులస్తులు వెదురుతో తయారు చేసిన వస్తువులను ప్రదర్శించారు. మదిరె రాము, ఎనగందుల బుచ్చన్న, బానావత్ గోవింద్, రాజేందర్, హరీశ్, నవీన్, ప్రసాద్, శ్రీనివాస్ తదితరులున్నారు.

నేడు కల్యాణ మండపం ప్రారంభం

నర్సాపూర్(జి): మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణ మండపాన్ని గురువారం శ్రీ శ్రీ శివానంద భారతి స్వామి ప్రారంభించనున్నట్లు ఆలయ కమిటీ సభ్యులు ఓ ప్రకటనలో పేర్కొన్నారు. ఈనెల19 నుంచి 25 వరకు రామకోటి ఉంటుందని.. భక్తులు రావాలని కోరారు.